# రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

### అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**విశాలాంధ్ర -అమనగల్లు :** కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూముల కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, గత ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కల్వకుర్తి నియోజకవర్గంలో పలు సమస్యల గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రస్తావించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి 82 కాలువ అసంపూర్తి పనులు పూర్తి చేయించి నిర్ణీత ఆయకట్టుకు సాగునీరు అందించాలని కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచి అధునాతన భవనాన్ని నిర్మించాలని అసెంబ్లీలో ప్రసంగించారు.కాల్వ నిర్మాణానికి కోట్ల రూపాయలు నిధులు ఖర్చుచేసిన అసంపూర్తి పనుల మూలంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల మండలాల పరిధిలో 35 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2017 లో డి.82 కాల్వ నిర్మాణం చేపట్టడం జరిగిందని, రూ.178 కోట్లు నిర్మాణానికి కేటాయించగా రూ.160 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. వెల్దండ మండలం చెరుకూరు వద్ద ఓ రైతు పొలానికి రూ .5 లక్షలు పరిహారం అందించకపోవడం వల్ల 2018లో పనులు నిలిపివేశారని, ఎమ్మెల్యే నారాయణరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం పట్టింపులేని ధోరణి వల్ల ఐదేళ్లయినా పనులు పూర్తి కాలేదని, రైతులకు సాగునీరు అందకుండా పోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. కేఎల్ ఐ డి82 కాలువ అసంపూర్తి పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. అదేవిధంగా కాల్వ నిర్మాణానికి భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు అందించాల్సిన రూ .40 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకుపోయి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తాననిమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానం యిచ్చారు.

## గ్రామీణ బంద్ విజయవంతం

**విశాలాంధ్ర, కాప్రా :** కార్మిక వ్యతిరేక నియంతృత్వ కార్పొరేట్ మతతత్వ అనుకూల విధానాలను దుందుడుకుగా అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు అందరూ ఐక్యమై దేశం నుంచి బీజేపీ కో హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో సమ్మె- గ్రామీణ భారత్ బంద్ ఏఎస్ రావు నగర్ నుండి ఈసీఐఎల్ వరకు దాదాపు 1400 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు.సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా బహిరంగ సభ... జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు ఎస్. శంకర్రావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు హేమలత,రేవతి, కళ్యాణి అంగన్వాడి కార్యదర్శి శోభారాణి,ఉపాధ్యక్షురాలు శివరాణి, కె.వి.ఆర్ యూనియన్ కార్యదర్శి నాయక్, సిఎన్టి నాయకుడు రమేష్ మాట్లాడుతూ...... బిజెపి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 10 సంవత్సరాలయ్యింది. అయినా కార్మికుల, రైతుల,సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించకపోగా ఇంకా సమస్యలు. పెరిగాయి. భారత్ వెలిగిపోతోంది. అచ్చాదిన్ ఆయేగా,విశ్వగురు ఆత్మనిర్భర్,భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో బిజెపి కార్యకర్తలకు వారి తాబేదారులకు వెల్ఫేర్ బోర్డు నిధులను అక్రమంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహ, సత్య ప్రసాద్, ధర్మేంద్ర, సాయిలు సిఐటియు నాయకులు బాలమణి, రేణుక, అంజమ్మ,జయసుధ,రాధ, వాసంతి. ఎస్ఎఫ్ఐ కాప్రా అధ్యక్షుడు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ కాప్రా మండల నాయకులు మనీష్ పాల్గొన్నారు.

## ఆమనగల్లు సీఐగా విజయకుమార్

**విశాలాంధ్ర - ఆమనగల్లు:** ఆమనగల్లు సీఐగా విజయ్ కుమార్ ను నియమిస్తూ శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన విజయ్ కుమార్ ను ఆమనగలు సీఐగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన సిఐ వెంకటేశ్వర్లు ఐదు రోజుల క్రితం సైబర్ క్రైమ్ సిఐగా బదిలీ కావడంతో ఆమనగల్లు సిఐగా విజయ్ కుమార్‌ను నియమించారు.

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

IFTU
AITUC
BKM
కేంద్ర బి.జె.పి. కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం
మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ ప్రకటిద్దాం !!
2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్

**విశాలాంధ్ర-జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం బాలాజీ నగర్ చౌరస్తా నుండి కోళ్ల ఫారం బస్టాండ్ వరకు జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి శివ బాబు,బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు.ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వం ధరల నియంత్రణ అరికట్టడంలో విఫలమయ్యారని.వారు దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి ఉద్యోగ అవకాశాలు లేక స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మికుల కుటుంబాలు పెరుగుతున్నాయి అన్నారు. విదేశీ బ్యాంకులను ములుగుతున్న లక్షల కోట్ల ప్రజాధనాన్ని వెనక్కి తీసుకువస్తానని పేదవారి బ్యాంక్ ఖాతాలో 15 లక్షలు డిపాజిట్ చేస్తామని మాటను మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకాన్ని బడ్జెట్ లో ప్రాధాన్యత తగ్గించారు అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పనికి 6 వందల రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దర్శనం యాదగిరి,సిపిఎం జవహర్ నగర్ కార్యదర్శి శివన్నారాయణ,కాప్రా మండల సహాయ కార్యదర్శి ఎం.రాజేశ్వరి,గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్వరూప, కీసర సిపిఐ మండల కార్యదర్శి వి.రవి నాయక్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఏ ఎల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పి.లక్ష్మణ్,ఐఎఫ్ టు యు నాయకులు మంగళపల్లి తిరుపతి,ట్రేడ్ యూనియన్ నాయకులు ఆంజనేయులు,లక్ష్మణ్, ఎండి జాన్,వెంకటమ్మ,తిరుపతి,ధనరాజు, మహిళా సమాఖ్య నాయకురాలు డి మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సాహసోపేతమైన నిర్ణయం : ఎమ్మెల్యే వీర్లపల్లి

**విశాలాంధ్ర,షాద్ నగర్, రూరల్:** నేను ఓ సామాన్య రజకుడిని శాసనసభలో నాకు అవకాశం కల్పించి మిమ్మల్ని ఎదిరించే ధైర్యం నాకు చట్టసభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారంటూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణన తీర్మానం ప్రవేశంపై మాట్లాడిన వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేతలకు అసెంబ్లీలో ఎమ్మెల్యే శంకర్ చురకలు కూడా అంటించడం విశేషం. కుల గణన ప్రతిపాదన వ్యవహారంపై మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొంటూ. బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని అన్నారు. సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా వివక్షను ఎదుర్కొన్న వారిలో ముఖ్యంగా తనలాంటి రజకులు, వడ్డెర, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి తదితర ఎన్నో కులాలు ఇబ్బందులు పడ్డాయని అన్నారు. వెనుకబడ్డ 136 బీసీ కులాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన ప్రతిపాదనతో సంతోషంగా ఉన్నారని సభ దృష్టికి తెచ్చారు. తానూ ఒక సామాన్య రజకుడిని అంటూ తనకు రాజకీయంగా అవకాశం కల్పించి శాసనసభలో ఒక ఎమ్మెల్యేగా మాట్లాడుతున్నానంటే దానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కారణమని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. చరిత్రలో బీసీ కులాల గణన అంశం ఒక ఆకాంక్షగా మిగిలిపోయిందని ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. బీసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని రాజకీయాలకు అతీతంగా అందరూ స్వాగతించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కేవలం 8 శాతం ఉన్న ఇతర వర్గాలే రాజకీయంగా రాజ్యాధికారం వారి చేతుల్లో ఉందని అన్నారు. కుల గణన ద్వారా సామాజిక రాజకీయ ఆర్థికంగా బాగుపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, భవిష్యత్తు తరాలకు ఇది ఎంతో మేలు చేస్తుందని, ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు బీసీలను కేవలం రాజకీయంగా వాడుకున్నారని ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చురకలు అంటిస్తూ బీసీలను ఉద్యమాలకు పెద్ద ఎత్తున వాడుకుని రాజ్యాధికారానికి మాత్రం దూరంగా ఉంచారంటూ ఎమ్మెల్యే శంకర్ సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలకు కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెడితే మల్లారెడ్డికి బాధగా ఉందంటూ ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల ఉజ్వల భవిష్యత్తుకు ఇది పునాదిగా మారుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా శంకర్ అన్నారు.

## కులగణన తీర్మానం చారిత్రాత్మక నిర్ణయం : ఆళ్ల

**విశాలాంధ్ర-బషీర్ బాగ్:** అసెంబ్లీలో కుల గణన తీర్మానం చారిత్రాత్మక నిర్ణయమని నేషనల్ ఓబీసీ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో కుల గణన నిర్వహించే బిల్లును ఆమోదించినందుకు, ఈ ప్రక్రియ కోసం భారీ నిధులను కేటాయించినందుకు తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు ఈ కీలకమైన డిమాండ్‌ను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.ఈ కుల గణన డేటా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి లక్ష్యీకృత సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల విధానాల పెంపొందించడానికి సహాయకారిగా ఉంటుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షించారు. ఈ కుల గణన తెలంగా ణాలో వివిధ వెనుకబడిన సామాజిక ఆర్థిక, విద్యా, ఉద్యోగ స్థితిగతుల పై ఖచ్చితమైన డేటాను అందిస్తుందన్నారు. కుల గణన సజావుగా, సమర్థవంతంగా జరిగేలా ఖచ్చితమైన డేటా సేకరణకు స్వచ్ఛంద సహాయాన్ని అందిస్తారని తెలిపారు.తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది వెనుకబడిన తరగతి వ్యక్తుల జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపిస్తుం దన్నారు. సామాజిక న్యాయం, వెనుకబడిన తరగతుల సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని, దానికి నిలువెత్తు నిదర్శనం కుల గణన నిర్ణయం అని తెలిపారు .తెలంగాణాలో సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధికి ఒక కొత్త శకానికి నాంది పలుకుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దక్షిణాది వంటల కళాఖండం ఏఐడీయూ

**విశాలాంధ్ర- జూబ్లీహిల్స్ :** అయిదు ( ఏఐడీయూ) అది తెలుగు కన్నడ భాషలలో "ఐదు"కి అనువదించినందున ఇది ఆ స్ఫూర్తిని పునర్నిర్వచించింది, ఇది తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ నుండి వైవిధ్యమైన రుచులు, వంటకాలను ఒకే చోట చేర్చడాన్ని సూచిస్తున్నందున ఇది ఎపిక్యూరియన్ ఆనందం కోసం అసాధారణమైన స్వర్గధామాన్ని అందిస్తుంది. ముత్యాల నగరంగా కీర్తించబడుతున్న హైదరాబాద్‌లో అతిథులను జూబ్లీహిల్స్‌కు స్వాగతిస్తూ, ఒకే పైకప్పు క్రింద ఈ రుచుల ఆస్వాదన చేయిస్తుంది. గ్యాస్ట్రోనమిక్ ఎక్సలెన్స్ యొక్క ప్రమాణాలను సమున్నతం చేస్తూ, ఈ రెస్టారెంట్ దక్షిణ భారతదేశం యొక్క శక్తివంతమైన రుచులను పరిచయం చేస్తుంది, ఈ ప్రాంతంలో అధునాతన రిఫ్రెష్ లగ్జరీ భోజన అనుభవాన్ని అందిస్తుంది. అయిదు, దక్షిణ భారత వంటకాలను గ్లోబల్ మ్యాప్‌లోకి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది, అతిథులకు ఐదు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న విభిన్న కలినరీ సంప్రదాయాల,అయ సూక్ష్మ అంశాలకు సైతం అమిత ప్రాధాన్యత అందిస్తూ రూపొందించిన వంటకం ఆహ్లాదకరమైన రుచులు అల్లికల ప్రయాణాన్ని ప్రారంభించేందుకు పనిచేస్తుంది. ఈ రుచికరమైన, ఆహ్లాదకరమైన ఎంపికలలో దక్షిణ భారతీయ ప్రాంతాల యొక్క శక్తివంతమైన సంప్రదాయాల నుండి పొంది తీర్చిదిద్దిన రిఫ్రెష్ కాక్‌టెయిల్‌లు కూడా భాగంగా ఉంటాయి. ఈ ఇంద్రియ సుడిగాలి మధ్య, అభిమానులు భోజనప్రియులుగా మాత్రమే కాకుండా కథకులుగా ఉద్భవిస్తారు , అయిదు యొక్క శక్తివంతమైన మొజాయిక్‌లో వారి స్వంత కథలను అల్లారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం

**విశాలాంధ్ర -కొత్తూరు :** దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంధు విజయవంతం అయ్యిందని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబు అన్నారు . శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ఈ సమ్మె కొనసాగింది . టిఎన్ టీయూసీ మండల అధ్యక్షుడు యాదగిరి చారి ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ ,నాట్కో ల్యాబ్ సిఐటియు యూనియన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ లు సమ్మెకు మద్దతు తెలిపి తిమ్మాపూర్ నుండి కొత్తూరు ,నందిగామ ,షాద్ నగర్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు . కొత్తూరులో భారీగా అంగన్వాడీలు, ఆయాలు ,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, మధ్యాహ్న భోజనం వర్కర్లు పాల్గొని రాస్తారోకో చేపట్టారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బబీస సాయిబాబు మాట్లాడుతూ దేశంలో పేదల పక్షాన నిలబడి పోరాడుతామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి కాకులను కొట్టి గద్దలకు పెట్టినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్స్ ,ఆశా వర్కర్స్ ,ఆయాలు ,గ్రామపంచాయతీ కార్మికులు ,మధ్యాహ్న భోజన కార్మికులు , ఐఐసిఎల్ డ్రయివర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**విశాలాంధ్ర - అమనగల్లు :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సిఐటియు, రైతు సంఘాలు, మున్సిపల్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కానుగుల వెంకటయ్య మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని కేంద్రం ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులు అమ్మేసి కార్పొరేట్లకు ప్రజల సొమ్మును అప్పగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గొర్ల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల్ల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ చెన్నయ్య, మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ లట్టుపల్లి సంగీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు బిబి, జ్యోతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## రావిదాస్ జయంతి అధికారికంగా నిర్వహించాలి :పుష్పలీల

**విశాలాంధ్ర-బషీర్ బాగ్ :** సంత్ గురు రావిదాస్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ మంత్రి పుష్పలీల విజ్ఞప్తి చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అఖిల భారతీయ రావిదాసీయ ధర్మ సంఘటన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రచారక్ ప్రమోద్ మహారాజ్ తో కలసి ఆమె మాట్లాడుతూ ఉత్తర భారత దేశంలో మాదిగ చామర్ కూలంలో చెప్పులు కుట్టే వృత్తి కులంలో పుట్టి ఆధ్యాత్మిక మార్గంలో ఎంతో మహారాజులను ప్రభావితం చేసిన గొప్ప మహనీయుడు సంత్ గురు రవిదాస్ అని కొనియాడారు. ఈ సమావేశంలో రాధాకృష్ణ మోహన్, శివరాజ్ మాదిగ, కొమ్ము ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

## 20న 'చలో హైదరాబాద్'

**విశాలాంధ్ర-బషీర్ బాగ్ :** ఆదివాసిలకు ఇండ్ల పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) 'చలో హైదరాబాద్'కు పిలుపునిచ్చింది. ఈ నెల 20న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వేలాది మంది ఆదివాసిలతో భారీ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గోదం గణేష్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో 'ఛలో హైదరాబాద్ మహాధర్నా' వాల్ పోస్టర్‌ను సమితి నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టిసావర్‌గాం గ్రామ సమీపంలో గుడిసెల్లో నివసిస్తున్న 2043 మంది నిరుపేద ఆదివాసీలకుమ ప్రభుత్వం తక్షణమే ఇండ్ల పట్టాలు ఇచ్చి, అక్కడ నివాసానికి అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యా, వైద్యం, మంచినీరు, రోడ్లు, రవాణ ,విద్యుత్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు, ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, సోయం బీంరావు, రామకాంత్, రాము,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

DELHI MITHAI

## ప్రజా సంఘాల ప్రదర్శన

**విశాలాంధ్ర-జవహర్ నగర్ :** జాతీయ కార్మిక, రైతు సంఘాలు దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌కు ఇచ్చిన పిలుపులో భాగంగా సంఘీభావం తెలియజేస్తూ మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారుల గుండా వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి. పాషామియా అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ రషీద్ ప్రసంగిస్తూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం మతతత్వ, కార్పొరేట్ అనుకూల విదేశీ, స్వదేశీ దోపిడీ రాజకీయాలను తీవ్రంగా ఖండించారు. ఇప్పా బడిగే వెంకటేష్, ఏపిఎంఎస్ మంతూరి అంజినేయులు, ఎం.డి.సైయద్, మహమ్మద్ వహీద్, అబ్దుల్లా, బాషా, మైబూబ్ షేక్ రహమత్, ఎం.డి. సాదుల్ పాషా, ఎం.డి.అజీమ్, గుమ్ షావలి, మైబూబ్ వలి, షేక్ మైనుద్దిన్, షేక్ మస్తాన్, మహమ్మద్ అబ్బు, ఎం.డి.జమాల్ తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

**విశాలాంధ్ర, శేరిలింగంపల్లి:** తమతో పాటు విధులు నిర్వహిస్తూ హఠాన్మరణం చెందిన తోటి సహోద్యోగి కుటుంబాన్ని మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆదుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్లో సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న యాదయ్య ఆగస్టు 8 2023న అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. యాదయ్యకు భార్య పూజ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పర్మగల్ల యాదయ్య 2007లో (ఏఆర్) కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి సైబరాబాద్‌లో విధులు నిర్వర్తించారు. అనంతరం 2011లో (సివిల్) కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించారు. 2011 బ్యాచ్‌కు చెందిన మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అనుకున్నదే తడవుగా సైబరాబాద్, రాచకొండ, కరీంనగర్ బ్యాచ్ మేట్లు అంతా కలిసి రూ.15 లక్షల విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో శంషాబాద్ దగ్గరలోని పెద్ద షాపూర్ లో యాదయ్య పిల్లల పేరు మీద 200 గజాల ప్లాట్ కొనడం జరిగింది. ఈ ప్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., చేతుల వీరిదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డిసిపి డాక్టర్ జి.వినీత్, మాదాపూర్ ఇన్ స్పెక్టర్ మల్లేష్, తదితరులు ఉన్నారు.

OMKARA
ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
ఓంకార ఎసెట్స్ రీకనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: యు67100టిజెడ్2014పిటిసి020363
రిజిస్టర్డ్ ఆఫీసు : 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిర్పూర్-641607. ఫోన్ : 04212221144
కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028.

[అనుబంధం-4-ఎ] [9(1)తో చదివే నిబంధన 8(6) చూడుము]
స్థిర ఆస్తి యొక్క ఇ-వేలం విక్రయం కొరకు బహిరంగ ప్రకటన
ఇ-వేలం తేదీ: 20 మార్చి 2024

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఎం/ఎస్. డిబిఎస్ బ్యాంక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా ఆధీనంలోకి తీసుకోబడిన దిగువ వివరించిన చరాచర మరియు స్థిర ఆస్తులు హామీ కలిగియున్న రుణదాతకు తనఖా/ ఛార్జ్ చేయబడి ఉన్నాయని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి క్రింద పేర్కొన్న రుణగ్రహీత (లు) మరియు సహ-రుణగ్రహీతల(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇప్పుడు డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్) 30-11-2023 నాటి అప్పగించిన ఒప్పందం ప్రకారం దిగువ పేర్కొన్న రుణగ్రహీత (లు) మరియు సహ-రుణగ్రహీత (ల) రుణాన్ని కంపెనీల చట్టం 1956 కింద ఏర్పాటు చేయబడి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సెక్యూరిటైజేషన్ అండ్ ఎసెట్ రీకనస్ట్రక్షన్ కంపెనీగా నమోదు కాబడిన మరియు 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిర్పూర్-641607 వద్ద రిజిస్టర్డ్ ఆఫీసు మరియు కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028 నందు కార్పొరేట్ ఆఫీసు కలిగియున్న మరియు ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఎం/ఎస్ ఓంకార అసెట్స్ రీకనస్ట్రక్షన్ (ప్రై.లి. లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) కు అప్పగించడమైనది.

ఇంకా, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) నుండి ఈ కింద పేర్కొన్న విధంగా హామీ కలిగియున్న రుణదాతకు చెల్లించాల్సిన బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు హామీకలిగియున్న రుణదాత యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడిన హామీ కలిగియున్న ఆస్తి (లు) 'ఎక్కడ ఉన్నవి అలాగే', 'ఏమంటే అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై విక్రయింపబడునని తెలియజేయడమైనది. రిజర్వు ధర, బిడ్ పెంపుదల మొత్తం, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ) మరియు ఇతర వివరాలు ఈ కింద పేర్కొనబడినవి:

| రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు | స్థిర ఆస్తి వివరాలు | మొత్తం బకాయిలు రూ.లలో | డిమాండ్ నోటీసు తేదీ స్వాధీనత తేదీ | రిజర్వు ధర (రూ.) | ఇఎండి (రూ.లలో) | ఆస్తి తనిఖీ తేదీ & సమయం | పెంపుదల విలువ |
|---|---|---|---|---|---|---|---|
| శ్రీ వర్షిణి ఆగ్రో ఇండస్ట్రీస్ | కామారెడ్డి పట్టణం, కామారెడ్డి పట్టణ కాలనీ, ఇంద్రానగర్ కాలనీ వద్ద ఉన్న బ్లాక్ నం.13, వార్డ్ నం.01 కింద ఉన్న 11.092006 నాటి ఆమోదిత లేఅవుట్ ప్లాన్ ఎల్.పి.నం. 303/హెచ్ఆర్ఓ/హెచ్1/2006 , సర్వే నం.54లో బహిరంగ ప్లాట్ నం.18, తూర్పు భాగం నివాసిత ఖాళీ స్థలం. కొలత 241.90 చదరపు గజాలు లేదా 202.20 చదరపు మీటర్లు. | 31.01.2024 నాటికి రూ. 3,69,01,152/- (మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల ఒక వెయ్యి నూట యాభై రెండు రూపాయలు మాత్రమే) | 07.08.2019<br>23.10.2019 | రూ. 13,22,000/- | రూ. 1,32,000/- | 11.03. 2024 | రూ. 30,000/- |
| శ్రీ వర్షిణి ఆగ్రో ఇండస్ట్రీస్ | కామారెడ్డి పట్టణం, కామారెడ్డి పట్టణ కాలనీ, ఇంద్రానగర్ కాలనీ వద్ద ఉన్న బ్లాక్ నం.13, వార్డ్ నం.1 కింద ఉన్న 11.092006 నాటి ఆమోదిత లేఅవుట్ ప్లాన్ ఎల్.పి.నం. 303/హెచ్ఆర్ఓ/హెచ్1/2006 , సర్వే నం.54లో బహిరంగ ప్లాట్ నం.13, 14 & 15 తూర్పు భాగం. కొలత 1423.40 | | | రూ. 77,78,000/- | రూ. 7,77,800/- | 11.03. 2024 | రూ. 1,60,000/- |
| శ్రీ వర్షిణి ఆగ్రో ఇండస్ట్రీస్ | టి.ఎస్. 500094, ఆర్ఆర్ జిల్లా, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా, కాప్రా మండలం, కాప్రా గ్రామం మరియు జీహెచ్ఎంసీ సర్కిల్, బ్లాక్ నం.2 కింద, యెల్లారెడ్డిగూడ, సర్వేనం.58/ఏ వద్ద ఉన్న నివాసిత బహిరంగ స్థలం. కొలత 1694 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాలు లేదా 501.6 చదరపు మీటర్లు. | | | రూ. 1,80,00,000/- | రూ. 18,00,000/- | 11.03. 2024 | రూ. 3,60,000/- |
| లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ | కె. వాసుబాబు తండ్రి అప్పయ్య సొంతంగా కలిగియున్నది తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, రాజమండ్రి రూరల్, హుకుంపేట పంచాయితీ, చైతన్యనగర్, ఆర్.ఎస్. 38/1, పూర ఏసీ 14-17 సెంట్లు ఈశాన్య మూల నందు గల విజేత అపార్ట్‌మెంట్ యొక్క 2వ అంతస్తు లో 800 చదరపు అడుగుల కొలతతో ప్లాట్ నం.ఎస్-3 నివాసిత అపార్ట్‌మెంట్. ఐటెమ్ నం.1 కలిగియున్నది: 205.5 చదరపు గజాల ప్లాట్ నం.19 మరియు ఐటెమ్ నం.2: 203.65 చదరపు గజాల ప్లాట్ నం.21. 2 ఐటెమ్‌లలో మొత్తం: 409.15 గజాలు | 31.01.2024 నాటికి రూ. 1,08,16,093/- (ఒక కోటి ఎనిమిది లక్షల పదహారువేల తొంభైమూడు రూపాయలు మాత్రమే) | 11.09.2019<br>12.11.2020 | రూ. 22,00,000/- | రూ. 22,000/- | 11.03. 2024 | రూ. 50,000/- |
| లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ | కె. వాసుబాబు తండ్రి అప్పయ్య సొంతంగా కలిగియున్నది తూర్పుగోదావరి జిల్లా, పాలచెర్ల, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, గ్రామం ఆర్.ఎస్. నం. 507/1, ఆమోదిత లేఅవుట్‌లో ప్లాట్ నం.17, 342 చదరపు గజాల కొలత విస్తీర్ణంలో ఉమ్మడి 1/10 అవిభాజ్య, అనిర్దిష్ట వాటా అనగా 34.22 చదరపు గజాలతో హిల్ కాలనీ, పిఆర్ నం.73/5, డి.నం. 4-339/13, ఎస్.నం.507/2, నవ్యసాయి రెసిడెన్సీ 3వ అంతస్తులో 850 చదరపు అడుగుల కొలత ప్లాట్ నం.సి-3, లక్ష్మీ నివాసిత అపార్ట్‌మెంట్. | | | రూ. 24,00,000/- | రూ. 24,000/- | 11.03. 2024 | రూ. 50,000/- |
| లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ | కె. వాసుబాబు తండ్రి అప్పయ్య సొంతంగా కలిగియున్నది ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి రూరల్, పైడిమొగయ్య గ్రామం, 773 చదరపు గజాలు ఖాళీ స్థలంలోని 500 చదరపు గజాల తూర్పు ముక్క భూమిలో పడమర పక్క ఏసి 0-32 1/2 సెంట్ల భూమిలో ఏసి 1-85 సెంట్ల మధ్యలో ఏసి 5-46 సెంట్ల వాయువ్యభాగంలో పూర ఏసి 10-92 సెంట్లలో న్యూ అల్లూరి లేఅవుట్ పక్కన 508/5 డి.నం. 2-136(దగ్గర) వద్ద ఉన్న ఖాళీస్థలం. | | 11.09.2019<br>19.12.2019 | రూ. 43,00,000/- | రూ. 43,000/- | 11.03. 2024 | రూ. 1,00,000/- |

ఇఎండి చెల్లింపు మరియు బిడ్ ఫారం సమర్పించుటకు చివరి తేదీ: 19-03-2024, సాయంత్రం 6:00 గం.ల వరకు.
వేలం తేదీ & సమయం: 20.03.2024 సమయం: మధ్యాహ్నం 03:00 గం. నుంచి సా.05:00 గం. వరకు.

వేలం యొక్క నియమ నిబంధనలు:
1. ఇఎండిని డిపాజిట్ చేసిన కాబోయే బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ని సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ శిక్షణ మొదలైన వాటిలో సహాయం కొరకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్"ని సంప్రదించవచ్చు. టెలి. హెల్ప్‌లైన్: +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ భావిక్ పాండ్యా, మొబైల్: 88666 82937,ఇ-మెయిల్ ని maharashtra@c1india.com సంప్రదించవచ్చును.
2. ఏదైనా ఆస్తి సంబంధిత విచారణ కోసం లేదా షెడ్యూల్ ఆస్తి యొక్క తనిఖీ కోసం, ఆసక్తిగల వ్యక్తులు సంబంధిత అధీకృత అధికారి-షకీల్ నిపాని (మొబైల్ 9167490977) ఇ-మెయిల్: shakil.nipani@omkaraarc.com లేదా పైన పేర్కొన్న చిరునామాలో పని దినాలలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చు.

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి http://omkaraarc.com/auction.phpలో అందించిన లింక్‌ని చూడండి

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) మరియు 6(2) కింద విక్రయం కొరకు చట్టబద్ధ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 మరియు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధన 8(6) & 9(1) మరియు 6(2) కింద పై రుణఖాతాలోని రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)కు ముప్పై (30) రోజుల తప్పనిసరి నోటీసు కూడా. పైన తెలిపిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలం ద్వారా విక్రయం నిర్వహించుటకు సంబంధించి వారికి తెలియజేయునది ఏమనగా... ఆస్తులను విడిపించుకోవాలని వారు కోరుకున్నట్లయితే, పైన తెలిపిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు అన్ని చార్జీలు మరియు ఖర్చులతో కలిపి విక్రయానికి ముందుగా ఏ సమయంలోనైనా చెల్లించవచ్చును. విఫలమైన పక్షంలో అధీకృతఅధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ అభీష్టం మేరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 8(5) కింద పేర్కొన్న ఏదైనా పద్ధతుల్లో ఆస్తి విక్రయించబడును.

సం/-
అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.
(ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరించునది)

తేదీ: 17.02.2024
స్థలం: ముంబై